అంకిత భావంతో పనిచేస్తేనే గుర్తింపు

- డీఎంహెచ్‌ఓ కోటాచలం

సూపర్‌వైజర్ లలితను సన్మానిస్తున్న డీఎంహెచ్‌ఓ

తిరుమలగిరి, జూలై 9 : ఉద్యోగులు అంకిత భావంతో పని చేస్తేనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని డీఎంహెచ్‌ఓ డాక్టర్ కోటాచలం అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వేల్పుల లలిత సూపర్‌వైజర్‌గా ఉద్యోగోన్నతిపై వెళ్తున్న సందర్భంగా మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో నిర్వహించిన అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం లలితను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్లు వందన, పద్మావతి, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూప, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకురావాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- మున్సిపల్ చైర్‌పర్సన్‌తో కలిసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సందర్శన

ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

బొడ్రాయిబజార్, జూలై 9 : జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్‌లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకు రావడానికి త్వరలో వ్యాపారుల సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణతో కలిసి ఆయన మార్కెట్‌ను పరిశీలించారు. మార్కెట్‌లో నిర్మించిన దుకాణాలు, సౌకర్యాలను ఆయన పరిశీలించారు. అధికారులను అడిగి దానికి సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, ఈఈ జీకేడీ ప్రసాద్, డీఈ సత్యారావు, కౌన్సిలర్ తాహెర్‌పాషా, ఆకుల లవకుశ ఉన్నారు.

గరిడేపల్లి : పూజలు చేస్తున్న గిరిజనులు

భక్తిశ్రద్ధలతో సీత్లా పండుగ

మఠంపల్లి : సీత్లా ఉత్సవాల్లో పాల్గొన్న గిరిజనులు, నాయకులు

గరిడేపల్లి, జూలై 9 : మండలంలోని కట్టకొమ్ముతండా గిరిజనులు మంగళవారం సీత్లాపండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పశువులను అలంకరించి, పోతురాజు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వానలు సక్రమంగా కురవాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో బాణోతు అంజయ్య, బాణోతు వెంకన్న, లునావత్ పాండు, జయరాం, రవి, రాజమ్మ, ఉష, పద్మ, భద్రమ్మ, లక్ష్మి, శివయ్య పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని కాల్వపల్లి తండా, కొత్తతండాలో మంగళవారం గిరిజనులు సీత్లాపండుగను ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు బోనాలతో తరలివెళ్లి సీత్లా భవానీ మాతకు నైవేద్యం సమర్పించారు.

కోదాడటౌన్ : పట్టణంలోని బాలాజీనగర్‌లో గల ప్రభుత్వ గిరిజన పాఠశాల విద్యార్థులు సీత్లా పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సీత్లభవానీకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన వసతిగృహ సంక్షేమాధికారి వంగపల్లి పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్యాన్ని మెరుగు పర్చాలి : డీపీఓ సురేశ్

నెమ్మికల్ సంత స్థలాన్ని పరిశీలిస్తున్న డీపీఓ సురేశ్

ఆత్మకూర్.ఎస్, జూలై 9 : గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని నెమ్మికల్ పశువుల సంత పరిసరాలను మంగళవారం పరిశీలించారు. సంత సమీపంలోని వీధుల్లో అపరిశుభ్రత ఉండడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. సంతలోని గుంతల్లో మొరం పోయించి తక్షణమే సరి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అంతకు ముందు గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. ఆయన వెంట ఎంపీడీఓ ఖాసీం, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, సిబ్బంది ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల, జూలై 9 : నేరేడుచర్ల పట్టణంలో బుధవారం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాన్‌పహాడ్ రోడ్డు విస్తర్ణలో భాగంగా నేరేడుచర్ల టౌన్-1 ఫీడర్ పరిధిలోని రాఘవేంద్ర మిల్ వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ మార్పు పనులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

దుకాణాలు తొలగించవద్దని కమిషనర్‌కు వినతి

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న చిరువ్యాపారులు

కోదాడ, జూలై 9 : కోదాడ పట్టణంలోని మండపం ఏరియాలో ఉన్న చిరు వ్యాపారుల దుకాణాలు తొలగించవద్దని కోరుతూ పలువురు చిరు వ్యాపారులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ రమాదేవికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు షేక్ నయీమ్, బొలిశెట్టి కృష్ణయ్య మాట్లాడుతూ 50 ఏండ్లుగా అనేక మంది పేదలు బడ్డీ కొట్లు ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్నారని తెలిపారు. వీరంతా మున్సిపాలిటీకి పన్నుకూడా కడుతున్నారని, వారిని అక్కడి నుంచి ఖాళీ చేయిస్తే కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనే అనేక మంది సదరు భూమిని ఆక్రమించేందుకు యత్నించగా అనేక పోరాటాలు చేసి సదరు స్థలాన్ని కాపాడినట్లు తెలిపారు. సదరు ప్రాంతంలో మినీ షాపులను నిర్మించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పాండురంగారావు, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, నాయకులు ఎండీ మహ్మద్, షేక్ దస్తగిరి, వేణుగోపాలరావు, జాఫర్, అబ్దుల్ రహీం, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంత వేలం వాయిదా

తిరుమలగిరి, జూలై 9 : తిరుమలగిరి మున్సిపాలిటీ సంత నిర్వహణ వేలాన్ని ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ తెలిపారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం నిర్వహించిన వేలం పాటకు ఎవ్వరూ రాకపోవడంతో వేలం వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు 18వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు డీడీలు సమర్పించాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్

జ్వరపీడితుల వివరాలను సేకరిస్తున్న వైద్య సిబ్బంది.

హుజూర్‌నగర్ రూరల్ , జూలై 9 : మన ఇండ్లల్లో, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్ సూచించారు. మంగళవారం మండలంలోని బూరుగడ్డ, లక్కవరం గ్రామాల ప్రజలు విషజ్వరాల బారిన పడడంతో మంగళవారం ఆయన గ్రామాలను సందర్శించారు. దోమల వ్యాప్తి వల్ల చికున్ గున్యా, మలేరియా, డెంగీ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. మన ఇండ్లల్లో, పరిసరాల్లో నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ వారంలో ఒకరోజు డ్రై డేను పాటించాలని సూచించారు. ఆయన వెంట మండల వైద్యాధికారి పుష్పలత, సీహెచ్‌ఓ పద్మ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

మురుగు గుంతలో ఆయిల్‌బాల్స్ వేస్తున్న అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, జూలై 9 : ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. 'సఫాయి అప్నావో.. బీమారీ భగావో' కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో మున్సిపల్ సిబ్బంది, స్వచ్ఛ వలంటీర్ల సహకారంతో పబ్లిక్ టాయిలెట్స్ పరిసరాలను శుభ్రం చేసి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానకాలంలో మన చుట్టుపక్క ప్రాంతాల్లోని గుంతల్లో, ఇంట్లోని కుండలు, పాత్రలు, డ్రమ్ములు, పాత టైర్లలో నీరు నిలిచి దోమలు వృద్ధి చెందడం ద్వారా వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. అనంతరం ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, కౌన్సిలర్ సుంకరి అరుణారమేశ్, జ్యోతి శ్రీవిద్యా కరుణాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ శివప్రసాద్, జిబ్బంది పాల్గొన్నారు.

12న వ్యవసాయ చట్టాలపై అవగాహన సదస్సు

నేరేడుచర్ల, జూలై 9 : మండలంలోని పెంచికల్‌దిన్నలో ఈ నెల 12న ఉదయం 9:30 గంటలకు వ్యవసాయ చట్టాలు, రైతు సంక్షేమ పథకాలు, వాటి పరిధి, ప్రయోజనాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా సెషన్స్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్యామ్‌శ్రీ మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సదస్సుకు సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి, మండల లీగల్ సర్వీసర్ కమిటీ సభ్యులు, తాసీల్దార్, సీఐ, ఎస్‌ఐ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

డీఎస్సీని వాయిదా వేయాలని నిరసన

నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

చివ్వెంల, జూలై 9 : డీఎస్సీ పరీక్ష వాయిదా వేసి నిరుద్యోగులు చదువుకోవడానికి తగిన సమయం ఇవ్వాలని బీఆర్‌ఎస్ నాయకులు కోడి బండ్లయ్య, శిగ వీరస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని బండమీది చందుపట్లలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆరు గ్యారంటీల పేరుతో రైతులు, నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులు డీఎస్సీ దరఖాస్తు చేసుకున్న తర్వాత కనీసం రెండు నెలల సమయం కూడా ఇవ్వకపోవడం వల్ల వారు పరీక్షకు సిద్ధం కాలేకపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో గుద్దేటి చినవెంకన్న, కోడి రవి, ఆంజనేయులు, శ్రీను, నాగరాజు, మదార్ పాల్గొన్నారు.

బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థినికి సన్మానం

విద్యార్థినిని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

నాగారం, జూలై 9 : మండలంలోని పసునూరు మోడల్ స్కూల్ విద్యార్థిని ఎస్‌కే. అస్రా తబుస్సుం బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడంతో మంగళవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుంట రమేశ్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని అస్లాం తబుస్సుం పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించడంతో పాటు బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.రమేశ్, శ్రీనివాస్, భూతం యాకమల్లు, రాజేందర్, కావలి కార్తీక్, మానసవీణ, కరుణాకర్, నాగరాజు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్గర ఘర్షణ.. వ్యక్తికి తీవ్రగాయాలు

- చికిత్స పొందుతూ మృతి

అనంతగిరి, జూలై 9: మండలంలోని వెంకట్రామాపురంలో గడ్డివాము విషయంలో ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఎస్‌ఐ నవీన్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పల్లె సుధాకర్(33), తుళ్లూరు అచ్చయ్య మధ్య గడ్డివాము విషయంలో గత నెల 30న గొడవ జరిగింది. ఇరువురు మధ్య మాట మాట పెరిగి సుధాకర్‌ను అచ్చయ్య నెట్టివేశాడు. దాంతో సుధాకర్ నేలపై బలంగా పడిపోగా తలకు తీవ్ర గాయమైంది. వెంటనే అతడిని చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి తల్లి పుల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నవీన్ తెలిపారు.

పోస్టల్ ఏజెంట్ల నియామకానికి దరఖాస్తులు

బొడ్రాయిబజార్, జూలై 9 : తపాలాశాఖలో ఏజెంట్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సూర్యాపేట డివిజన్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ జి.సైదులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సాహవంతులైన యువతీ, యువకులకు ఇది సువర్ణ అవకాశమని పేర్కొన్నారు. సూర్యాపేట డివిజన్‌లోని 347 పోస్టాఫీసుల పరిధిలో కమిషన్ ప్రాతిపదికన పని చేసేందుకు 18 ఏండ్లు నిండి పదో తరగతి ఉత్తీర్ణులైన వారికి శిక్షణ ఇచ్చి ఏజెంట్లుగా నియమించనున్నట్లు తెలిపారు. గృహిణులు, పార్ట్ టైం ఉద్యోగులు, ఇతర ఇన్సూరెన్స్ కంపెనీల ఏజెంట్లు, పోస్టల్ ఏజెంట్లు కూడా ఈ ఏజెన్సీ తీసుకోవచ్చని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో సుమారు 200ల మంది ఏజెంట్లను నియమించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు టెన్త్ మెమో, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో ఈ నెల 18న ఉదయం సూర్యాపేట హెడ్ పోస్టాఫీసులో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని, వివరాలకు 9985392675 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

నడిగూడెం, జూలై 9: వానకాలం సీజన్‌లో వరి సాగుచేసే రైతులు నారు దశ నుంచే ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సామాజిక కార్యకర్త మొలుగూరి గోపి సూచించారు. మంగళవారం నడిగూడెంలో పలువురు రైతులకు చెందిన వరినారు మడులను పరిశీలించారు. రైతులు రసాయన ఎరువులు కాకుండా సహజ సిద్ధంగా లభించే ఎరువులను వినియోగించడం ద్వారా ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులను పొందవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెరిగి, అధిక దిగుబడి వస్తుందన్నారు.

విరివిగా మొక్కలు నాటాలి : ఎంపీడీఓ

బౌద్ధ మ్యూజియం వద్ద మొక్క నాటుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్

నాగారం, జూలై 9 : ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటి సంరక్షించాలని ఎంపీడీఓ దారా శ్రీనివాస్ కోరారు. మంగళవారం నాగారం మండలం ఫణిగిరి గ్రామంలోని బౌద్ధ మ్యూజియం వద్ద నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సీహెచ్. వీరేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ పూలమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **అదావత్ సుమలత**, W/o : **జితేందర్**, **వయస్సు** : 38 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : పార్దునాయక్ తండ, కొండప్రోలు, దామరచర్ల, నల్లగొండ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : నల్లగొండ జిల్లా రిజిస్ట్రారు వారి అజ్మాయిషీకి లోబడి కోదాడ సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయాధికారి పరిధిలో యున్న సూర్యాపేట జిల్లా, కోదాడ మున్సిపాలిటీ మండలము, కోదాడ రెవిన్యూ లిమిట్స్‌లోని బ్లాక్ నెం.15, సర్వే నెం. 455/ఆ2, 455/ఈ2, 455/ఈ/1/1/4, (455/ఈ/1/1/2), 456/1/1/3 (456/1/1/1), 456/1/1/4 (456/1/1/2), 454/ఉ/1/1 (454/ఉ/1), 248/ఇ1/4 (248/ఇ1/2), 455/ఈ1/2, 455/ఈ1/1/1, 455/అ1/2, 455/ఇ, 455/ఆ1/1, 248/ఇ1/3, 248/అ1/1 (248/అ1), 248/ఆ1/1 (248/ఆ1), 248/ఆ2/2 (248/ఆ2/1), 248/ఇ1/2 (248/ఇ1/1), 455/ఇ1, 455/ఇ2, 455/ఇ4, 455/ఇ3, 244/3 (244/2), 246/3 (246/1), 246/4 (246/2) మి.లే., "SRI SAI DEVELOPERS, KHAMMAM X ROAD" అను వెంచర్ పేరుతో ప్లాట్లుగా ఏర్పాటుగావించి, APPLICATION NO: 012047/LO/DTCP/3046/0032/ 2022, DATE : 27.12.2022, Tentative LP.No. 0031/LO/3046/2023, DATE : 12.02.2023, ప్లాటు నెం. 26 దాఖల విక్రయ ఖాళీ స్థల విస్తీర్ణం చ॥గ॥ 260లకు సరియైన 217.36 చ॥మీ॥ షెడ్యూలాస్తి బ్లాక్ నెం. 15 లక్ష్మీపురం కాలనీ న్యూప్లాటింగ్ ఏరియాలో కలదు. **డాక్యుమెంట్ నెం. 1910/2023** గల ఆస్తికి హద్దులు : **ఉత్తరం** : ప్లాటు నెం. 27 స్థలం, – 65'.0'', **దక్షిణం** : ప్లాటు నెం. 25 స్థలం – 65'.0'', **తూర్పు** : 30 అడుగుల మున్సిపాలిటీ రోడ్డు – 36'.0'', **పడమర** : ప్లాటు నెం. 29 స్థలం – 36'.0''.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **అదావత్ సుమలత**, W/o : **జితేందర్**, **వయస్సు** : 38 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : పార్దునాయక్ తండ, కొండప్రోలు, దామరచర్ల, నల్లగొండ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : నల్లగొండ జిల్లా రిజిస్ట్రారు వారి అజ్మాయిషీకి లోబడి కోదాడ సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయాధికారి పరిధిలో యున్న సూర్యాపేట జిల్లా, కోదాడ మున్సిపాలిటీ మండలము, కోదాడ రెవిన్యూ లిమిట్స్‌లోని బ్లాక్ నెం.15, సర్వే నెం. 455/ఆ2, 455/ఈ2, 455/ఈ/1/1/4, (455/ఈ/1/1/2), 456/1/1/3 (456/1/1/1), 456/1/1/4 (456/1/1/2), 454/ఉ/1/1 (454/ఉ/1), 248/ఇ1/4 (248/ఇ1/2), 455/ఈ1/2, 455/ఈ1/1/1, 455/అ1/2, 455/ఇ, 455/ఆ1/1, 248/ఇ1/3, 248/అ1/1 (248/అ1), 248/ఆ1/1 (248/ఆ1), 248/ఆ2/2 (248/ఆ2/1), 248/ఇ1/2 (248/ఇ1/1), 455/ఇ1, 455/ఇ2, 455/ఇ4, 455/ఇ3, 244/3 (244/2), 246/3 (246/1), 246/4 (246/2) మి.లే., "SRI SAI DEVELOPERS, KHAMMAM X ROAD" అను వెంచర్ పేరుతో ప్లాట్లుగా ఏర్పాటుగావించి, APPLICATION NO: 012047/LO/DTCP/3046/0032/2022, DATE : 27.12.2022, Tentative LP.No. 0031/LO/3046/2023, DATE : 12.02.2023, ప్లాటు నెం. 31 దాఖల విక్రయ ఖాళీ స్థల విస్తీర్ణం చ॥గ॥ 245.28లకు సరియైన 205.05 చ॥మీ॥ షెడ్యూలాస్తి బ్లాక్ నెం. 15 లక్ష్మీపురం కాలనీ న్యూప్లాటింగ్ ఏరియాలో కలదు. **డాక్యుమెంట్ నెం. 1911/2023** గల ఆస్తికి హద్దులు : **ఉత్తరం** : ప్లాటు నెం. 30 స్థలం, – 61'.32'', **దక్షిణం** : 30 అడుగుల మున్సిపాలిటీ రోడ్డు– 61'.32'', **తూర్పు** : ప్లాట్ నెం. 24 స్థలం – 36'.0'', **పడమర** : 30 అడుగుల మున్సిపాలిటీ రోడ్డు– 36'.0''

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ప్రముఖ హోటల్‌లో చిట్యాల మరియు చౌటుప్పల్ నందు పని చేయుటకు వెలకమ్ గర్ల్స్, సర్వీస్ గర్ల్స్ మరియు హెల్పర్స్ వెంటనే కావలెను. సంప్ర: 7675910480.
NT-325870

PLOT FOR SALE
★నల్లగొండలో కలెక్టరేట్ దగ్గర డైట్ కాలేజ్ ఎదురుగా 282 గజాల కమర్షియల్ ప్లాటు అమ్మబడును. సంప్రదించగలరు. సెల్: 9912738000, 7780727743.
NT-323532

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

గంజాయి విక్రయిస్తున్న ఆరుగురి అరెస్ట్

- పరారీలో మరో ఇద్దరు

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ చరమాందరాజు

హుజూర్‌నగర్, జూలై 9 : గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఆరుగురు యువకులను హుజూర్‌నగర్ పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మంగళవారం రాత్రి హుజూర్‌నగర్ సీఐ చరమాందరాజు విలేకరులకు వెల్లడించారు. హుజూర్‌నగర్‌కు చెందిన వీరమల్ల ఉపేందర్(24), షేక్ రజిఅఫ్రోజ్ (22), షేక్ యాసిర్(21), బత్తిని ఉమేశ్ (19), మీసాల గోపి (23), చిల్ల వికాస్ (21) స్నేహితులు. కొద్ది రోజులుగా గంజాయి అమ్మడం, కొనడం చేస్తున్నారు. గత నెల 25న వీరితో పాటు సయ్యద్ రహ్మత్ బాబా, షేక్ బాలసైదా బెలనో కారులో ఏపీలోని అరకు వెళ్లారు. అక్కడ గుర్తు తెలియని వ్యక్తి నుంచి రూ.20వేలతో 5 కిలోల గంజాయిని కొనుగోలు చేసి 27న తిరిగి హుజూర్‌నగర్‌కు వచ్చారు. అఫ్రోజ్, ఉపేందర్, వికాస్, గోపి సదరు గంజాయిలో కొంత సేవించి మిగిలిన దానిని లింగగిరి రోడ్డులోని కాటమయ్య గుడి వెనుక షేక్ యాసిర్ , బత్తిని ఉమేశ్‌కు అమ్ముతుండగా హుజూర్‌నగర్ ఎస్‌ఐ ముత్తయ్య పట్టుకున్నారు. ఆరుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 235 గ్రాముల గంజాయి, సెల్‌ఫోన్లు, బెలనో కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. నిందితుల్లో సయ్యద్ రహ్మత్ బాబా, షేక్ బాల సైదాలు పరారీలో ఉన్నట్లు సీఐ వెల్లడించారు. సమావేశంలో ఎస్‌ఐ ముత్తయ్య, ఏఎస్‌ఐ బలరాంరెడ్డి పాల్గొన్నారు.

11న ఆలయ భూముల కౌలుకు వేలం

బొడ్రాయిబజార్, జూలై 9 : జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయానికి చెందిన భూముల కౌలుకు ఈ నెల 11న ఉదయం 10.30 గంటలకు ఆలయ ఆవరణలో వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ లక్ష్మణ్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట రెవెన్యూ సీతారాంపురం పరిసరాల్లోని సర్వే నంబర్ 587లో 2.04 ఎకరాలు, 588లో 0.33(తరి) గుంటల భూమిని రెండు సంవత్సరాలు కౌలుకు ఇచ్చేందుకు వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల వారు రూ.10వేల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని, వివరాలకు సెల్ : 9849474038ను సంప్రదించాలని సూచించారు.

అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి : సీఐటీయూ

మేళ్లచెర్వు, జూలై 9 : అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో వివిధ రంగాల కార్మికులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్మికుల పెండింగ్ సమస్యలపై బుధవారం నిర్వహించనున్న డిమాండ్స్‌డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఖాసిం సైదా, దస్తగిరి, మదార్, సైదులు, గోపిరెడ్డి పాల్గొన్నారు.

అన్నదానం

కోదాడటౌన్, జూలై 9 : కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలు డాక్టర్ శ్రీకాంత్, ఉపేందర్, లక్ష్మీనారాయణ, తిరుమలరావు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య, సెక్రటరీ తిరుపతయ్య పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడిన డీలర్లను తొలగించాలని వినతి

అదనపు కలెక్టర్ బీఎస్ లతకు వినతిపత్రం అందిస్తున్న మేడారం గ్రామస్తులు

నేరేడుచర్ల, జూలై 9 : రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన రేషన్ డీలర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ బీఎస్ లతకు వినతి పత్రం అందించారు. 22 టన్నుల రేషన్ బియ్యం తరలిస్తూ పట్టుబడిన మండలంలోని మేడారం, బక్కయ్యగూడెం, పెంచికల్‌దిన్న గ్రామాలకు చెందిన డీలర్లను పూర్తిగా తొలగించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు లక్ష్మీనారాయణ, మధు, శ్రీను, సీతయ్య, జానకిరాములు, ఉస్మాన్, నరేశ్, నాగరాజు, లింగయ్య, రమేశ్, వెంకటయ్య, నరేశ్, సైదులు పాల్గొన్నారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న మండల ప్రత్యేకాధికారి రాములు

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

- మండల ప్రత్యేకాధికారి రాములు

పెన్‌పహాడ్, జూలై 9 : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పెన్‌పహాడ్ మండల ప్రత్యేకాధికారి రాములు సూచించారు. మంగళవారం మండలంలోని సింగారెడ్డిపాలెం గ్రామం ప్రధాన రహదారి వెంట నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ ఇండ్లతో పాటు వీధుల్లో పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలను నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఎంపీఓ నరేశ్, ఏపీఓ రవి, పంచాయతీ కార్యదర్శి, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేసారం పంచాయతీ కార్యదర్శికి షోకాజ్

సూర్యాపేట రూరల్, జూలై 9 : సూర్యాపేట మండలం కేసారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.ప్రదీప్‌కుమార్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు డీపీఓ సురేశ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రదీప్‌కుమార్ విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం వల్ల గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు. దాంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యదర్శికి షోకాజ్ నోటిసు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది సమయ పాలన పాటించాలి

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులత

నూతనకల్, జూలై 9 : అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది సమయ పాలన పాటించాలని, పిల్లలకు మెనూ ప్రకారం ఫీడింగ్ అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులత సూచించారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్ల సమావేశంలో మాట్లాడారు. పిల్లల ఎత్తు, బరువును కొలిచి ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలన్నారు. సమ్, మమ్ పిల్లలను గుర్తించి సమీప ఆరోగ్య కేంద్రంలో హెల్త్ చెకప్ చేయించాలన్నారు.